ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2027-28 సంవత్సరానికి గానూ రబీ పంటలన్నింటికి కనీస మద్దతు ధరను పెంచుతూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింద ని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

2. పర్యాటక రంగం కేవలం వినోదా నికి పరిమితం కాకుండా, ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రధాన స్తంభంగా, ఉపాధికి ముఖ్యమైన వనరుగా నిలుస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు.

3. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో రేపు జరిగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్-UPSC శతాబ్ది వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు.

4. గువాహటి వేదికగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతోన్న రెండో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 405 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది.

**CABINET**

2027-28 మార్కెటింగ్ సంవత్సరానికి గాను రబీ పంటలన్నింటికీ కనీస మద్దతు ధరల పెంపుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ - CCEA ఈరోజు ఆమోదం తెలిపింది. కేంద్ర క్యాబినెట్ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , మీడియాతో మాట్లాడుతూ... రైతులు తమ పంటకు లాభదాయకమైన ధరలు పొందేలా

చూసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. MSPలో అత్యధిక పెంపు కుసుమపంటకు క్వింటాలుకు 675 రూపాయలు, ఆవాలు క్వింటాలుకు 413 రూపాయలని మంత్రి తెలిపారు. అలాగే గోధుమలను 25 రూపాయల చొప్పున పెంచినట్లు మంత్రి వెల్లడించారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

ఈ సమావేశంలో పీఎం-ధారా పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని వైష్ణవ్ అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల మధ్య 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక ఇంధన సరఫరాకు వీలుగా దేశ అంతర్రాష్ట్ర ప్రసార వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

ఈ పథకం, పునరుత్పాదక ఇంధనాన్ని అభివృద్ధి చేసే లేదా ఉత్పత్తి చేసే సంస్థ వద్ద , 50 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడానికి కూడా వీలు కల్పిస్తుందని మంత్రి తెలియజేశారు.

NSD

**GAJENDRA SINGH**

పర్యాటక రంగం కేవలం ప్రయాణం, వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రధాన స్తంభంగా , ఉపాధికి ముఖ్యమైన వనరుగా నిలుస్తోందని కేంద్ర సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. న్యూఢిల్లీలో అసోచామ్ నిర్వహించిన జాతీయ పర్యాటక సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి... ప్రపంచ వ్యాప్తంగా నేడు భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ ఈ రంగం వృద్ధిని కొనసాగిస్తోందని చెప్పారు. గత ఏడాది దేశంలో దేశీయ పర్యాటక రంగం 12.5 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని , దేశ వ్యాప్తంగా 428 కోట్లకు పైగా పర్యాటకులు సందర్శించారని మంత్రి తెలియజేశారు. అలాగే , గత ఏడాది రెండు కోట్ల 53 లక్షల మందికి పైగా విదేశీ పర్యాటకులు భారతదేశాన్ని సందర్శించారని మంత్రి పేర్కొన్నారు.

బైట్ ... షెకావత్, కేంద్ర మంత్రి

ప్రపంచ పర్యాటక కేంద్రంగా దేశ ప్రతిష్టను బలోపేతం చేయడంలో సమర్ధవంతమైన పర్యాటక ప్రాంత నిర్వహణ మ పర్యాటకుల అనుభవాల నాణ్యత కీలకమని గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు.

NSD

**PM UPSC**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్- UPSC శతాబ్ది వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 1926లో UPSC స్థాపన జరిగి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, గత ఏడాది అక్టోబర్ 1న ప్రారంభమైన వేడుకల ముగింపునకు ఈ కార్యక్రమం వేదిక కానుంది. ఈ సందర్భంగా UPSC శతవార్షిక స్మారక నాణెం , స్మారక తపాలా బిళ్ళ , 100 Landmark Judgements- Shaping the Policies of UPSC and Public Service Commissions in India అనే పుస్తకాన్ని కూడా ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు.

NSD

**AMITH SHAH**

2029 నాటికి పంజాబ్‌ను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు జలంధర్‌లో జరిగిన నషా ముక్త్ పంజాబ్ ర్యాలీ అమిత్ షా ప్రసంగిస్తూ... రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలించడమే ప్రధాన అంశంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను BJP కచ్చితంగా నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అరికట్టడంలోనూ, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదాన్ని అంతం చేయడంలోనూ ప్రభుత్వం విజయం సాధించిందని అమిత్ షా పేర్కొన్నారు. ఇకపై పంజాబ్‌ను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన షహీద్ భగత్ సింగ్, ఉధమ్ సింగ్ వంటి పంజాబ్ వీరులకు అమిత్ షా, నివాళులు అర్పించారు.

NSD

**KUMARASWAMY**

న్యూఢిల్లీలో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ -ఎంహెచ్ఐ ఇండస్ట్రీ యాక్సిలరేటర్ ప్రాజెక్టం నివేదికను కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి. కుమారస్వామి ఈరోజు డిజిటల్ గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంతో ఎంహెచ్ఐ ఇండస్ట్రీ యాక్సిలరేటర్ ప్రాజెక్ట్ ముగిసిందని , దేశీయ సాంకేతిక ఉత్పాదక సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన ప్రాముఖ్యత స్పష్టమైందని మంత్రి పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత కు అగుణంగా , దేశం కేవలం అధునాతన సాంకేతికతలకు వ్యవస్థగా ఉండటానికే పరిమితం కాకుండా , వాటి అభివృద్ధి కేంద్రంగా నిలిచే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని మంత్రి అన్నారు.

NSD

**అమిత్ షా తెలంగాణ పర్యటన**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటిస్తారు. 3న రాత్రికి హైదరాబాద్ చేరుకుని హోటల్ కాకతీయలో బస చేస్తారు. పర్యటనలో భాగంగా 4వ తేదిన మెదక్ జిల్లా , బ్రాహ్మణపల్లి వద్ద అమూల్ సంస్థ నిర్మించే మిల్క్ యూనిట్‌కు భూమిపూజ చేస్తారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత కరీంనగర్ లోని ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ప్రెస్ నోట్

**QUANTUM**

క్వాంటం SECURE కమ్యూనికేషన్‌లో వెయ్యి కిలోమీటర్లకు పైగా దూరాన్ని అధిగమించి సాంకేతిక సామర్థ్యాలలో భారత్ ఒక మైలురాయిని సాధించిందని శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఎనిమిదేళ్ల లక్ష్యంలో సగాన్ని మూడేళ్లలోపే అధిగమించిందని ఆయన తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ క్వాంటం మిషన్ ప్రగతి క్యూ ఫౌండ్రీ కార్యక్రమ ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్వాంటం మిషన్ వ్యవస్థలో ప్రస్తుతం 14 సాంకేతిక బృందాలు, 17 ప్రాజెక్ట్ బృందాలు, 150 మందికి పైగా పరిశోధకులు, 17

రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 43 సంస్థలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

NSD

**TEXTILE**

జౌళి రంగంలో వస్తున్న నూతన సాంకేతికతలపై చర్చించేందుకు న్యూఢిల్లీలో రేపు ఒక సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో లఘు ఉద్యోగ్ భారతి జాతీయ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా జౌళీ రంగానికి చెందిన 400 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు చర్చించేందుకు ఈ సదస్సు ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈ సదస్సును ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తాయని, తెలిపారు.

NSD

**ASIAN GAMES**

జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో భారత్ ఆధిపత్యాన్ని ప్రదర్శించి, వివిధ విభాగాల్లో మూడు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. జ్యోతి సురేఖ, చికిత రావు, ప్రితీక ప్రదీప్‌లతో కూడిన భారత మహిళల జట్టు ఫైనల్‌లో, చైనాపై 238-234 తేడాతో విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది. మిక్స్ డ్ కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో చికితా రావు, సాహిల్ రాజేష్ జాధవ్ జోడీ ఉత్కంఠభరితమైన షూట్-ఆఫ్‌లో దక్షిణ కొరియాపై 158-157తో విజయం సాధించింది. పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో కుశాల్ దలాల్, సాహిల్ జాధవ్, గణేష్ మణిరత్నంలతో కూడిన భారత జట్టు, చైనాపై 238-237తో స్వల్ప తేడాతో విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. దీంతో భారత్ ప్రస్తుతం 10 స్వర్ణాలు, 21 రజతాలు, 28 కాంస్య పతకాలతో మొత్తం 59 పతకాలు సాధించి పతకాల పట్టికలో 7వ స్థానంలో నిలిచింది.

DESK

**MEN'S CRICKET**

గువాహటి వేదికగా భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతోన్న రెండో వన్డేలో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 405 పరుగులు చేసింది. వెస్టిండీస్ జట్టులో ముగ్గురు ఆటగాళ్లు సెంచరీలు నమోదు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ 2, రవీంద్ర జడేజా 2, గుర్నూర్ బ్రార్ 2, ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ తీశారు.

NSD

**GUJARAT**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాలకు వ్యతిరేకంగా గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ , ఇండియన్ కోస్ట్ గార్డ్ , కేంద్ర నిఘా సంస్థలు సంయుక్తంగా చేపట్టిన ఒక భారీ ఆపరేషన్‌లో , దాదాపు మూడు వేల కోట్ల రూపాయల విలువైన 526 కిలోలకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాయి. ముంబై వైపు వెళ్తున్న ఆజాద్ అనే ఇరానియన్ పడవను లక్షద్వీప్ తీరం వద్ద భద్రతా దళాలు అడ్డుకున్నాయని గుజరాత్ ATS DIG సునీల్ జోషి తెలిపారు.

NSD

**SWATI EP-I 30.09.2026**

**FUR REV CABINET**

The Cabinet Committee on Economic Affairs (CCEA) today approved an increase in the Minimum Support Prices (MSPs), for all mandated Rabi crops for the Marketing Season 2027-28. Briefing the media in New Delhi after the Union Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said the decision has been taken to ensure remunerative prices for farmers for their produce. He said the highest absolute increase in MSP has been announced for safflower at 675 rupees per quintal, followed by rapeseed and mustard at 413 rupees per quintal. The Minister said the MSP for lentil, or masur, has been increased by 390 rupees per quintal, barley by 136 rupees per quintal, gram by 83 rupees per quintal and wheat by 25 rupees per quintal.

**(BYTE: ASHWINI VAISHNAW)**

The increase in MSPs for mandated Rabi crops for the Marketing Season 2027-28 is in line with the Union Budget 2018-19 announcement of fixing MSPs at a level of at least one-and-a-half times the All-India

weighted average cost of production.

The Minister said the CCEA has also approved the implementation of the Intelligent Traffic Management System (ITMS) project by the Delhi Police at an estimated cost of over one thousand 789 crore rupees, inclusive of taxes. He said the project will cover 42 identified traffic corridors and will be implemented in three phases over 24 months, followed by five years of operation and maintenance.

**(BYTE: ASHWINI VAISHNAW)**

Delhi has around 71 lakh active registered vehicles. Vehicular growth has substantially outpaced the expansion of road infrastructure, while traffic regulation continues to depend significantly on fixed signal timings and manual intervention. The ITMS seeks to make better use of available road capacity by enabling traffic management to respond dynamically to actual traffic conditions.

Mr. Vaishnaw said the Cabinet also approved the Green Energy Corridor (GEC) Phase-III scheme. He said the historic initiative will strengthen India's intra-state transmission system to enable the evacuation of up to 135 gigawatts of renewable energy across States and Union Territories. The Minister said, the scheme also provides for the deployment of 50 gigawatt-hours of Battery Energy Storage Systems at the renewable energy developer or generator end, or at any other location of importance for grid flexibility. This will help address intermittency, congestion and peak-hour curtailment, as well as meet demand during non-solar hours. The Minister said the scheme will facilitate grid integration and power evacuation within the States and Union Territories.

**(BYTE : ASHWINI VAISHNAW)**

**ANKIT/ANUPAM/1757**

**SWATI:PAWAN EP-I 30.09.2026**

**REV AMIT SHAH-PUNJAB**

**Senior BJP leader and Union Home Minister Amit Shah** has said that Punjab will be made drug-free by the end of 2029. Addressing a 'Nasha Mukt Punjab Rally' in Jalandhar today, **Mr. Shah said, the BJP would contest the upcoming Assembly elections in Punjab on the issue of making the state free from the menace of drugs**. He said the BJP fulfills the promises it makes. Mr. Shah said the government has

addressed terrorism in Jammu and Kashmir and ended extremism in the North-East, adding that the focus will now be on making Punjab drug-free.

Paying tribute to martyrs from Punjab, including Shaheed Bhagat Singh and Udham Singh, who played a significant role in country's freedom struggle, Mr. Shah said the state, once known for its bravery, agriculture and prosperity, is now facing the challenge of drug menace. **He blamed Aam Aadmi Party government in the state for deteriorating law and order situation, corruption and rising drug-related problems in Punjab**. Mr. Shah said he met families affected by drug abuse who had lost their loved ones. **He assured them that if the BJP comes to power in the state, those involved in selling drugs would be dealt with firm**ly. The Home Minister also assured farmers that their concerns will be addressed. **He said efforts will also be made to revive industries and create employment opportunities for the youth in Punjab**.

<><><>**RAJESH BALI/JALANDHAR/MAIL/1619 HRS**

**BISHAL EP-I 30.09.2026**

**KUMARASWAMY- MHI**

Union Minister for Heavy Industries HD Kumaraswamy today unveiled and digitally launched the Impact Report of the Ministry of Heavy Industries (MHI) Industry Accelerator Project in New Delhi. Mr Kumaraswamy said that the event marked the conclusion of the MHI Industry Accelerator Project and highlighted the importance of building domestic technological and manufacturing capabilities. The Minister said that the vision of Atmanirbhar Bharat requires India to move beyond being a large market for advanced technologies and develop the capacity to manufacture and export them. Mr Kumaraswamy said that the MHI Industry Accelerator Programme have provided more than 35 crore rupees in Grant-in-Aid for 10 technologies, with the objective of supporting their progression from Technology Readiness Level 3 to Level 9.

Highlighting the scale of support extended under the Scheme for Enhancement of Competitiveness in the Indian Capital Goods Sector - Phase II, he said that the scheme has a total financial outlay of one thousand 207 crore rupees and aims to support common technology development and services infrastructure. He added that under the scheme,

33 projects have been approved.

**SHIVANG/BHANU/1509 HRS**

**BISHAL EP-I 30.09.2026**

**QUANTUM- SINGH**

Science and Technology Minister Dr Jitendra Singh today said that India has achieved a landmark milestone in its technological capabilities, crossing over one thousand kilometers in quantum secure communication. He added that it has surpassed half of its eight-year target in less than three years. The minister made these remarks at the inaugural session of National Quantum Mission PRAGATI Q FOUNDRY event in New Delhi. He said that national quantum mission ecosystem currently encompasses 14 technical groups, 17 project teams, over 150 dedicated researchers, and 43 institutions spanning 17 states and two Union Territories. He highlighted the critical role of early industry engagement to ensure quantum innovations achieve commercial viability and long-term sustainability. Dr Singh added that the mission seeks to fortify national security while establishing India as a dominant global deep-tech hub heading toward the centenary of its independence in 2047.

**Byte Jitendra Singh (GNR MAIL)**

During the event, the minister also launched 9 new startups under National Quantum Mission. PRAGATI Q-Foundry 2026 is a national lab-to-market platform and investor meetup under the National Quantum Mission-NQM. The platform brings together researchers, startups, industry leaders, investors, policymakers, and technology partners to strengthen India's quantum materials and devices ecosystem through collaboration, demonstration, and technology translation.

**<><>AMAN/1450 HRS**

**SWATI EP-II 30-09-26**

**EVE. MEN'S CRICKET-ODI TARGET**

In Men's Cricket, West Indies have set a target of 406 runs for host India on the second ODI of the three-match series in Guwahati. In reply, India were ______ for _____in _______overs when reports last came in.

Earlier, put in to bat, West Indies posted 405 runs for the loss of 7 wickets in their allotted 50 overs, their first 400-plus total in ODI cricket. John Campbell, Shai Hope and Amir Jangoo hit centuries as the West Indies surpassed their previous best of 389 against England in 2019.

After a convincing eight-wicket victory in the opening match in Thiruvananthapuram, India aims to extend their lead in the series and establish an insurmountable advantage.

**JPG/NET/1920 HRS**